తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
వరంగల్ - ఆదిలాబాద్
హన్మకొండ| జనగాం |ములుగు నిర్మల్ |మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి కొమురం భీం అసిఫాబాద్
మహబూబాబాద్
సోమవారం
11 ఆగస్టు 2025
పేజీలు : 08
Follow :

## దేవాదుల ప్రాజెక్ట్ ద్వారా
# సాగు నీరును అందిస్తాం

- ప్రభుత్వానికి అత్యంత ప్రాముఖ్యమైన ప్రాజెక్టు దేవాదుల
- దేవాదుల ప్రాజెక్ట్ తో రాష్టంలోని 17 నియోజకవర్గాలకు సాగునీరు అందిస్తాం
- రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క



**ములుగు ప్రతినిధి, కన్నాయిగూడెం, ఆగష్టు 10(జనంసాక్షి) :** దేవాదుల ప్రాజెక్ట్ ప్రభుత్వానికి అత్యంత ప్రాముఖ్యమైన ప్రాజెక్ట్ అని, ప్రాజెక్ట్ పరిధిలోని 17 అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలోని ఆయకట్టుకు సాగునీరును అందిస్తామని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క అన్నారు. ఆదివారం ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలం దేవాదుల ప్రాజెక్ట్ ప్రాంగణంలో జె చొక్కారావు దేవాదుల ఎత్తిపోతల ప్రాజెక్ట్ పనుల పురోగతిపై దేవాదుల ప్రాజెక్ట్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క మాట్లాడుతూ దేవాదుల ప్రాజెక్ట్ అత్యంత ముఖ్యమైన ప్రాజెక్ట్17 నియోజకవర్గాల పరిధిలో ఆయకట్టుకు త్వరితగతిన పూర్తి చేయాలనే ఉద్దేశ్యం తో ప్రభుత్వం ఉందని పేర్కొన్నారు. 67 కోట్ల తో భూసేకరణ చేపట్టనున్నామని తెలిపారు. దశల వారిగా నిధులను విడుదల చేస్తామన్నారు. 71 మీటర్ల తో 17 నియోజకవర్గాలకు సాగునీరందిస్తామని అన్నారు.

వార్త మెయిన్ 12లో

# రోడ్డు ప్రమాదం ఇద్దరు యువకులు మృతి



**గణపురం, ఆగస్టు10( జనం సాక్షి):** రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు మృతి చెందిన ఘటన గణపురం మండలంలో ఆదివారం సాయంత్రం చోటు చేసుకుంది.

వార్త మెయిన్ 7లో



## కరెంట్ తీగలపై విరిగిపడ్డ చెట్టు

### కూలిన రెండు కరెంటు స్తంభాలు

**పాలకుర్తి, ఆగస్టు 10 (జనంసాక్షి) :** జనగామ జిల్లా, పాలకుర్తి మండలం విస్నూర్ గ్రామంలోని బొడ్రాయి సమీపంలో ప్రధాన రోడ్డులో ఆదివారం కురిసిన వర్షానికి ప్రమాదవశాత్తు చెట్టు కూలి, కరెంటు తీగలపై పడడంతో రెండు కరెంటు స్తంభాలు కూలి రోడ్డుపై పడ్డాయి, దీంతో ఎలాంటి ప్రాణ నష్టం జరగకపోవడంతో గ్రామస్తులు ఊపిరి పీల్చుకున్నారు,

## రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి



**నస్పూర్ (జనంసాక్షి):** నస్పూర్ రాయల్ టాకీస్ దగ్గర జరిగిన రోడ్డు ప్రమాదం లో బైక్ పై నుంచి పడి చిలువేరు సాగర్ అనే యువకుడు మృతి చెందడం జరగింది. రైస్ మిల్లు రోడ్ నుంచి బైక్ పై ముగ్గురు అతివేగంగా వచ్చి రోడ్డు పక్కన ఉన్న సిమెంట్ ట్యాంకును ఢీకొట్టగా సాగర్ అక్కడికక్కడే మృతి చెందగా మరో ఇద్దరికి గాయాలవగా చికిత్స కోసం మంచిర్యాల ప్రభుత్వ హాస్పత్రికి తరలించారు. పోలీసులు ఘటన స్థలికి చేరుకుని ప్రమాదం పై దర్యాప్తు చేస్తున్నారు.

# మట్టిలో మాణిక్యానికి ఆత్మీయ వీడ్కోలు

### సక్రం పవార్ పదవి విరమణ సమావేశంలో సిఐ కాశీరాం..



**మహబూబాబాద్ ప్రతినిధి, ఆగస్టు 10 (జనం సాక్షి):** ఒక సామాన్య కుటుంబంలో జన్మించి, అసాధారణమైన ప్రతిభతో పట్టుదలతో నిజాయితీగా వారిశ్రమతో అభివృద్ధి చెందిన వాంకుడోతు సక్రం పవార్ ఒక నిజమైన ఆదర్శంగా అందరినీ ప్రభావితం చేసే వ్యక్తిత్వం కల్గిన నేత మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం లోని ఏపూర్ గ్రామానికి చెందిన తొలితరం ప్రభుత్వ ఉద్యోగిగా వారి విజయాలు ప్రతి ఒక్కరికీ గర్వకారణంగా నిలిచాయని తన సాధన ఉద్యోగ జీవితం ద్వారా గ్రామ ప్రజలకు ఓ స్ఫూర్తిదాయక మార్గాన్ని చూపాయని వారు అన్నారు. వాంకుడోతు మోతి అమిర్యా నాయక్ గారి కుటుంబంలో ఆరవ సంతానంగా జన్మించి అత్యంత ఆర్థిక భౌతిక పరిస్థితులను అధిగమించి నేటి తరనికి ఆదర్శ వంతునిగా ఊహించలేని పరిస్థితుల మధ్య ఎటువంటి ఆధునిక సౌకర్యాలు లేని రోజులలో ఇంటి నుండి పాఠశాలకు వెళ్లేందుకు కనీసం రహదారులు కూడా లేని ఏజెన్సీ గ్రామం నుండి దాట్టమైన అడవులు దాటి పుస్తకాలు మోస్తూ విద్యాభ్యాసాన్ని కొనసాగించి అత్యంత శ్రమతో కూడిన ప్రయాణంలో అతని సోదరులను విద్యలో పూర్తిగా సహకరిస్తూ బలమైన మద్దతుగా నిలిచారు. తాము కలిగిన సంప్రదాయ వ్యవసాయ నేపథ్యాన్ని పక్కన పెట్టి చదువుపై నమ్మకంతో వారి కుటుంబ సహకారం ఆయన విజయయాత్రలో కీలక పాత్రను పోషించరు అంతర్గత గ్రామం నుంచి వచ్చిన సక్రం విద్యను ఆయుధంగా మలుచుకొని తన జీవితాన్ని గొప్పగా నిర్మించుకున్న మహానుభావుడిగా వెలుగొందరని వారు కొనియాడారు. ఈ సందర్భంగా వంకుడోత్ సక్రం పవర్ మాట్లాడుతూ ఇండియన్ ఎయిర్‌లైన్స్ జాతీయ స్థాయి సంస్థలో

ఎయిర్ ఇండియా సంస్థలో ఏజిఏం (ఏవియేషన్) హెూదాలో సేవలందిస్తూ తమ నిజాయితీ నిబద్ధత కృషి ఎంతో మంది సహచరులకు ప్రేరణగా నిలిచారని అత్యుత్తమ ప్రదర్శనతో భారత ప్రభుత్వ వైమానిక రంగ అభివృద్ధిలో తమదైన పాత్ర పోషించానని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఇ వి భగవాన్ జూంకిలాల్ రాందాస్ డాక్టర్ మంగీలాల్ రవీందర్ దేవుసింగ్ దిలీప్ రమేష్ వెంకన్న మిషన్ రాముడ కొట్య చందా కోటేష్ ఉదయ్ కుమార్ వెంకన్న జైల్ బాబు సర్దార్ బాబు పవిత్ర అర్జున్ వరహాల్ భారత్ నాయక్ రామన్న నాయక్ బలోజీ వీరన్న శివ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**మహదేవపూర్:ఆగస్టు 10 (జనంసాక్షి):** మహాదేవపూర్ మండలం సూరారం జెడ్పి హై స్కూల్ 2001- 2002 పదవ తరగతి చదివిన విద్యార్థినీ విద్యార్థులు ఒకే దాటిపై వచ్చి పాత తీపిజ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ పూర్వ విద్యార్థులంత ఒక కాడ కలుసుకొని ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్నారు. అలాగే పూర్వ విద్యార్థులంతా ఆనందంగా రామప్ప లక్నవరం టూరిజంవెళ్లి చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుకు చేసుకుంటూ ఒక్కొక్కరి ఆత్మీయ పలకరింపులతో అందరిని ఎంతగానో ఆకట్టుకుంది. సూరారం జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాల లో చదువుకున్న విద్యార్థులు. వ్యాపారవేత్తలుగా. ప్రభుత్వ . ప్రవేట్ ఉద్యోలుగా వివిధ రంగాల్లో అభివృద్ధిలో చెందిన వారి స్థాయిని గుర్తుకు చేసుకుంటూ ఆనందోత్సవాలతో మంచి కార్యక్రమాలను సమాజానికి తోడ్పడే విధంగా స్నేహపూర్వకంగా కలిసిమెలిసి ఉండాలని రామప్ప దేవాలయం ఆవరణంలో ప్రతి ఒక్కరికి శిల్డ్ అందజేసుకున్నారు.

## బిజెపిలో పలువురి చేరిక...



**చెన్నారావుపేట, ఆగస్టు 10 (జనం సాక్షి):** మండలంలోని జీడిగడ్డ తండా గ్రామానికి చెందిన వివిధ పార్టీలకు చెందిన యువకులు గుగులోత్ అరుణ్, భూక్య సుమన్, గుగులోత్ నటరాజ్, ఆంగోత్ ప్రశాంత్, భూక్య రాకేష్, బానోత్ రాజ్ కుమార్ లు భూక్య నవీన్ ఆధ్వర్యంలో బిజెపి పార్టీలో వారికి బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి గోగుల రాణా ప్రతాపరెడ్డి కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల మోసపూరిత హామీలపై విసుగు చెంది రాబోయే రోజుల్లో భారతీయ జనతా పార్టీ మాత్రమే ప్రత్యామ్నాయమని గ్రహించి పెద్ద ఎత్తున బిజెపిలో చేరుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు దామెరుప్పుల శేఖర్, జిల్లా కౌన్సిల్ మెంబర్ దుంకదువ్వ రంజిత్, ప్రధాన కార్యదర్శి మురహరి విజయ్, భూక్య హరీష్, భూక్య వినోద్, భూక్య రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

## భోధ వ్యాధి నిర్మూలనా మన అందరి భాధ్యత

• డాక్టర్ ప్రత్యూష



**గంగారం ఆగస్టు 10 (జనంసాక్షి):** భోధ వ్యాధి నిర్మూలనా మన అందరి భాధ్యతా జిల్లా ప్రజారోగ్య శాఖ ఆధ్వర్యంలో ఫిలేరియా నిర్మూలన కోసం మాస్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ (ఎండిఏ) కార్యక్రమం ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమాన్ని జిల్లా రోగనిరోధకత మరియు శిశు ఆరోగ్య కార్యక్రమాల అధికారి డాక్టర్ లక్ష్మీనారాయణ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక పిహెచ్సి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ప్రత్యూష కూడా పాల్గొన్నారు. డాక్టర్ లక్ష్మీ నారాయణ మాట్లాడుతూ, ఫిలేరియా వంటి దోమల ద్వారా వ్యాపించే వ్యాధులను నిర్మూలించేందుకు ప్రతి అర్హులైన వ్యక్తి తప్పక మందులు తీసుకోవాలని ప్రజలకు సూచించారు. 2 సంవత్సరాల లోపు పిల్లలు, గర్భిణీ స్త్రీలు, తీవ్రమైన అనారోగ్యంతో ఉన్నవారు మినహా, మిగిలిన వారందరూ ఈ మందులు తప్పక తీసుకోవాలని తెలిపారు. ఈ మందులు ఉచితంగా గ్రామ, వార్డు స్థాయిలో వైద్య సిబ్బంది ద్వారా పంపిణీ చేయబడతాయని చెప్పారు. ప్రజలందరూ మాస్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ కార్యక్రమంలో పాల్గొని, ఫిలేరియా నిర్మూలనలో భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు.

## నల్లగొండ సుర్జేశ్‌కు శ్రీ గిడుగు రామమూర్తి పురస్కారం



**భీమదేవరపల్లి ఆగస్టు10 (జనంసాక్షి) :** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని కొప్పూర్ గ్రామానికి చెందిన. నల్లగొండ సుర్జేశ్ యొక్క సాహిత్య సేవను గుర్తించిన ఆంధ్రప్రదేశ్ విజయవాడకు చెందిన తెలుగు కళారత్నాలు సాంస్కృతిక సేవా సంస్థ.తెలుగు భాషా దినోత్సవం జాతీయ శతాధిక కవి సమ్మేళనం పురస్కరించుకొని కరీంనగర్ లోని ఫిలింభవన్ లో జరిగిన సమావేశంలో తెలుగు కళా రత్నాలు సాంస్కృతిక సేవా సంస్థ సీఈవో డా. ఉలవలపూడి వేంకట రత్నం,జాతీయ కమిటీ జాతీయ ప్రోగ్రామ్ డైరెక్టర్ డా.ధనాశి ఉషారాణి భవాని సాహిత్య సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు వైరాగ్యం ప్రభాకర్ చేతుల మీదుగా శ్రీ గిడుగు రామమూర్తి పురస్కారాన్ని నల్లగొండ సుర్జేశ్ కు అందజేశారు. నల్లగొండ సుర్జేశ్,నవయుగ శతకం,దశధీరులు కావ్యఖండికతో పాటు అనేక సందర్భానుసార పద్యాలు రాసారు.ఆయన రాసిన రచనలు అనేక సంకలనాలలో అచ్చయ్యాయి.పద్య కవిత్వ కార్యశాల అనే వాట్సాప్ సమూహం ద్వారా కొత్తగా పద్య రచన చేస్తున్న వారికి సలహాలు,సూచనలు అందిస్తూ తర్ఫీదునిస్తున్నారు. ఆయన ప్రస్తుతం జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కాటారం మండలం ఒడిపిలవంచ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలుగు స్కూల్ అసిస్టెంట్‌గా పని చేస్తున్నారు. అవార్డు అందుకున్న సందర్భంగా కొప్పూర్ గ్రామ పెద్దలు, ప్రజలు తన తోటి ఉపాధ్యాయులు అభినందించారు.

## ఒరిజినల్ ఒంగోలు బ్రేడ్ ఆవులు పెంపకం



**పర్వతగిరి ఆగస్టు 10 (జనంసాక్షి):** పర్వతగిరి మండల కేంద్రంలో ఒరిజినల్ ఒంగోలు బ్రెడ్ ఆవులు పెంపకం ప్రారంభించిన చింతపట్ల వినుకర్ రావు ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఆక్సిజన్ పీల్చుకొని మళ్ళీ ఆక్సిజన్ వేడిచే ఏకైక జంతువు ఆవులు అని తెలిపారు అంతే కాకుండా తనకున్న పర్వతగిరిలో గల ఫామ్ హౌస్‌లో వివిధ రకముల బ్రీడ్ ఆవులు హంసలు పక్షులు వృక్షాలు పెంచుతాను అని తెలిపారు పర్వతగిరి మండలంలో ఇలాంటి కార్యక్రమాలు ఎన్నో చేస్తూ యువతకు ఎంతో ప్రోత్సహిస్తూ వారికీ రోల్ మోడల గా నిలుస్తున్న చింతపట్ల వినుకర్ రావు.

## శ్రావణమాసంలో బోనాల వైభవం...!

• తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక పల్లెల్లో బోనాల వేడుకలు





**మంగపేట, ఆగస్ట్ 10 (జనంసాక్షి):** శ్రావణమాసంలో తెలంగాణలోని పల్లెలు, పట్టణాలలో బోనాల వేడుకలు హెరీరెత్తిపోతాయి. ముల్లోకాల నుండి కాపాడే అమ్మవారిని ఆరాధించడం బోనాల వెనక అసలు సిసలైన నేపథ్యం ఉంది. పోచమ్మ, మైసమ్మ, కట్ట మైసమ్మ, పెద్దమ్మ, ఎల్లమ్మ వంటి గ్రామ దేవతలకు కొత్త కుండలో బోనం (భోజనం) నైవేద్యంగా సమర్పించి ఈ ఏడాది పాడి పంటలు, పశుసంపద, పిల్లాపాపల్ని చల్లంగా చూడాలని, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని అమ్మవార్లకు మొక్కులు చెల్లించుకుంటారు. డప్పు చెప్పులు, శివసత్తుల పూనకాలు, పోతురాజుల విన్యాసాలు మేళా తాళాలతో మహిళలు నెత్తిన బోనాలను ఎత్తుకొని ఊరేగింపుగా వెళ్లి అలయాల్లో తల్లులకు నైవేద్యాలను సమర్పిస్తారు. ఆదివారం మంగపేట మండలంలోని మంగపేట, బోర్ నర్సాపూర్, కొత్త మల్లూరు లతో పాటు ఇతరత్రా గ్రామాల్లో వివిధ కుల సంఘాల ఆధ్వర్యంలో బోనాల ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. బోనం అంటే భోజనం...అమ్మ ప్రసాదించిన ఆహారాన్ని అమ్మకే నివేదించడం బోనాల సాంప్రదాయం. కొత్త కుండకు సున్నం, పసుపు రాసి కుంకుమను అద్దుతారు. చందనం చల్లుతారు. వరి లేదా జొన్నతో నింపిన ఘటానికి మామిడి ఆకులు, వేప రెమ్మలు కడతారు, దీపం వెలిగించడానికి అనుకూలంగా కుండ పైన మట్టి మూకుడును పెడతారు. అలా దీపాలను వెలిగించుకొని నెత్తిన బోనాలను ఎత్తుకొని ఊరేగింపుగా వెళ్లి అమ్మవార్లకు బోనాలను సమర్పిస్తారు. అనంతరం అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పిస్తారు. ఇది తరాలు మారినా తరగని తెలంగాణ సంస్కృతికి నిదర్శనం. బోనంతో ప్రత్యేక అనుబంధం ...శ్రావణ మాసంలో గ్రామ దేవతలైన పోచమ్మ, మైసమ్మ, కట్ట మైసమ్మ, పెద్దమ్మ తల్లి, ఎల్లమ్మ తల్లుల రుణం తీర్చుకుంటారు.

# భక్తులరాకతో జనసంద్రంగా మారిన ఆలయ ప్రాంగణం



**మంగపేట, ఆగస్ట్ 10 (జనంసాక్షి):** ములుగు జిల్లా మంగపేట మండలంలోని మల్లూరు శ్రీ హేమాచల కొండలపై స్వయంభుగా వెలసిన ఆదిలక్ష్మి, చెంచులక్ష్మి సమేత లక్ష్మీనరసింహస్వామి క్షేత్రంకు భక్తులు వరస సెలవులు రావడం అందులో ఆదివారం కావడంతో భక్తులు భారీగా తరలిరావడం జరిగింది. భక్తుల రద్దీతో ఆలయ ప్రాంగణం జనసంద్రంగా మారింది. స్వామివారిని దర్శించుకోవడం కొరకు వివిధ రాష్ట్రాల నుండి సుదూర ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాల నుంచే కాకుండా ఇతర జిల్లాల నుంచి భారీ సంఖ్యలో వచ్చారు. ముందుగా చింతామణి జలధారల వద్ద పుణ్య స్నానాలు ఆచరించి జలాంజనేయస్వామిని, పంచముఖాంజనేయ స్వామిని, రమ సత్యనారాయణ స్వామిని దర్శించుకున్నారు. అనంతరం కొండపై స్వయంభుగా వెలసి విరాజిల్లుతున్న లక్ష్మీనరసింహస్వామిని పక్కనే కొలువుదీరిన ఆదిలక్ష్మి, చెంచులక్ష్మి అమ్మవార్లను దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. స్వామివారి మూలవిరాటకు ప్రదానార్చకుడు ముక్కామల రాజశేఖరశర్మ ఆలయ అర్చకులు పవన్ కుమారాచార్యులు, ఏడు నూతన ఈశ్వరచంద్ర రామానుజన్ శర్మ, ముక్కామల వెంకట నారాయణ శర్మ, అని పెద్ది రాజీవ్ నాగ శర్మలు తిలా తైలాబి షేకాలు చేసి నూతన పట్టు వస్త్రాలు గజ మాలతో



సుందరంగా అలంకరించి భక్తులకు దైవ దర్శనాలు గావించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తగిన ఏర్పాట్లను ఈవో శ్రవణం సత్యనారాయణ పర్యవేక్షించారు. కార్యక్రమంలో ఆలయ సిబ్బంది సీతారాములు, లక్ష్మీనారాయణ, గణేష్, నాగార్జున్, పుల్లయ్యలు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్తున్న కానిస్టేబుళ్లకు సన్మానం




**పాలకుర్తి, ఆగస్టు 10 (జనంసాక్షి):** పాలకుర్తి మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో గత 5 సంవత్సరాలుగా మహిళ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న గుండాగాని ప్రశాంతి సుబేదారి పోలీస్ స్టేషన్ కు బదిలీపై వెళుతున్న సందర్భంలో ఆదివారం పాలకుర్తి ఎస్ఐ లింగారెడ్డి కుటుంబ సమేతంగా మహిళ కానిస్టేబుల్ ప్రశాంతిని, అదేవిధంగా ఆమె భర్త అశోక్ గత ఐదు సంవత్సరాలుగా కొడకండ్ల పోలీస్ స్టేషన్లో కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తు కాజీపేట పోలీస్ స్టేషన్ కు బదిలీపై వెళుతున్న సందర్భంగా ఇరువురు దంపతులకు ఎస్సై ఘనంగా సన్మానించారు, ఈ సందర్భంగా ఎస్సై లింగారెడ్డి మాట్లాడుతూ మహిళ కానిస్టేబుల్ ప్రశాంతి తో పాటు ఆమె భర్త అశోక్ ఇద్దరు కూడా వారి వారి పోలీస్ స్టేషన్లలో అంకితభావంతో విధులు నిర్వహించి,పోలీస్ ఉన్నతాధికారుల మండల ప్రజల మన్ననలు పొందాలని గుర్తు చేశారు, గత ఐదు సంవత్సరాలుగా సమర్థవంతంగా పనిచేసి బదిలీపై వెళుతున్న సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలిపారు, భవిష్యత్తులో తాము చేసే ఉద్యోగంలో కూడా మంచి ఆఫీసర్లుగా పేరు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు,

## రైతు బీమాకు ధరఖాస్తు చేసుకోవాలి

• ఏడిఏ పరశురాం



**పాలకుర్తి, ఆగస్టు 10(జనంసాక్షి):** గతంలో ధంఖాస్తు చేయని ఐదెకరాలలోపు రైతులకు మరో కసారి రైతు బీమాకు ప్రభుత్వం అవకాశం కల్పిం చిందని, ఈ నెల 13 వరకు రైతు బీమా కోసం ధరఖాస్తు చేసుకో వాలని పాలకుర్తి ఏడీఏ పరశురాం తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ 2024-25 సంవత్స రానికి సంబంధించి జూన్ 5 నాటికి కొత్త పట్టాదార్ పాస్ పుస్తకం పొందిన రైతులందరు అర్హులని తెలి పారు. 18 ఏండ్ల నుంచి 59 సంవత్సరాల వయసు గల రైతులు రైతు బీమాకు అర్హులని తెలిపారు. కొత్త రైతులు నమోదు, పాత రైతుల రెన్యూవల్ చేస్తారని తెలిపారు. రైతు బీమా వివరాలను ఏఈవోలు నమోదు చేస్తారని తెలిపారు. ఈ అవకాశాన్ని రైతులు చదివి సద్విని యోగం చేసుకోవాలని కోరారు.

## నూతన వధూవరులను ఆశీర్వధించిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు



**పర్వతగిరి ఆగస్టు10 (జనంసాక్షి):** పర్వతగిరి మండల కేంద్రానికీ చెందిన వెలుగు విలేకర్ దొడ్డ శ్రీనివాస్ శోభ కూతురు శ్రీజ రోహిత్ దుస్స రమేష్ (కీ.శే స్వరూప దంపతుల కుమారుడు నరేష్- రవళి వివాహ మహోత్సవానికి హాజరై ఆశీర్వదించిన పర్వతగిరి మాజీ సర్పంచ్ చిం తపట్ల మాలతి సోమేశ్వర్ రావు మాజీ ఎంపీటీసీ మాడుగుల రాజు బి ఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు మండల్ యూత్ అధ్యక్షులు బూర శ్యామ్ మండల్ నాయకులు రంగు కుమార్ గౌడ్ (ఫెర్టిలైజర్) బల్లె వెంకటరాజంతుల రమేష్ పుల్లూరి సరయ్య (ప్రెస్‌చీదురాల వేణుగోపాల్)మండల కోశాధికారి దబేట్ట నరేష్ ఉన్నారు.

# ముత్యాలమ్మ తల్లి గూడూరు గ్రామ ప్రజలను చల్లగా చూడాలి

- గూడూరు,గొల్లగూడెం,వడ్డెరగూడెం, చెంద్రుగూడెంలో అంగరంగ వైభవంగా బోనాల సందడి
- ముత్యాలమ్మ తల్లిని కుటుంబ సమేతముతో కలసి దర్శించుకున్న వాంకుడోత్ కొమ్మాలు నాయక్

**గూడూరు,ఆగస్టు10(జనంసాక్షి):** గూడూరు గ్రామ పంచాయతీ పరిధిలో బోనాల పండగ సందర్భంగా ఆదివారం గూడూరు, గొల్లగూడెం, వడ్డెర గూడెం,చెంద్రుగూడెం గ్రామాలలో బోనాల పండగను అంగరంగ వైభావంగా జరుపుకున్నారు .గ్రామాలలోని ప్రజలందరూ డీజే పాటలతో,డప్పు చప్పుళ్లతో మహిళలు బోనాలను ఎత్తుకొని ముత్యాలమ్మ దేవాలయాలకు చేరి, మహిళలు పాటలు పాడుకుంటూ ముత్యాలమ్మ తల్లిని దర్శిం చుకున్నారు.అనంతరం చెంద్రుగూడెంలోని ముత్యాలమ్మ దేవాలయాన్ని వాంకుడోత్ కొమ్మాలు నాయక్, గూడూరు ముత్యాలమ్మ దేవాలయంలో బీరం





శ్రీపాల్‌రెడ్డి, లు కుటుంబ సమేతముతో దర్శించుకొని తల్లిని మొక్కుకొని వస్త్రాలను సమర్పించినారు.ఈసందర్భంగా కొమ్మాలు నాయక్,బీరం శ్రీపాల్ రెడ్డి మాట్లాడుతూ గూడూరు మండల ప్రజలందరిని చల్లంగా చూడాలని,అందరికి అష్టైశ్వర్యాలు,సుఖ సంతోషాలు కలుగజేయాలని, పాడి పంటలు బాగా పండాలని,గూడూరు గ్రామ పంచాయతీని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడ మే మా లక్ష్యమని,పదవి ఉన్న లేకపోయినా నిరంతరం ప్రజల కోసమే సేవా చేస్తామని, గూడూరు గ్రామ పంచాయతీ ప్రజలందరిని చల్లంగా చూడాలని ముత్యాలమ్మ తల్లిని వేడుకొన్నారు.

# బీసీల అభ్యున్నతికి కృషి చేసిన పుంజాల శివశంకర్

- మున్నూరు కాపు సంఘం జిల్లా అధ్యక్షుడు పోగుల సారంగపాణి
- మాజీ గవర్నర్ పుంజాల శివశంకర్ ఫ్లెక్సీకి పాలాభిషేకం



**స్టేషన్ ఘన్పూర్, ఆగస్టు 10 (జనంసాక్షి) :** బీసీల అభ్యున్నతికి ఎంతగానో కృషిచేసిన మహానీ యుడు పుంజాల శివశంకర్ అని మున్నూరు కాపు సంఘంజనగాం జిల్లాఅధ్యక్షుడు పోగుల సారంగపాణి అన్నారు.ఆదివారం స్టేషన్ఘన్పూర్ మున్సిపాలిటీ పరిధి లోని చాగల్ లో మున్నూరు కాపుసంఘం జనగాం జిల్లా అధ్యక్షుడు పోగుల సారంగపాణి ఆధ్వర్యంలో మున్నూరు కాపు ముద్దు బిడ్డ, కేంద్ర మాజీ మంత్రి, మాజీ గవర్నర్ పుంజాల శివశంకర్ 96వ జయంతిని ఘనంగా నిర్వహించారు.అనంతరం పుంజాల శివశంక ర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా మున్నూరు కాపు సంఘం జిల్లా అధ్యక్షుడు పోగుల సారంగపాణి మాట్లాడుతూ స్వయంకృషితో మున్నూ రుకపు ముద్దు బిడ్డ మాజీ కేంద్రమంత్రి,మాజీ గవర్నర్, కేంద్ర న్యాయశాఖమంత్రిగా పుంజాల శివశంకర్ పలు హెూదాలో ఉండి ప్రజలకు సేవలు అందించారని అన్నా రు. న్యాయకోవిధులు,బీసీల అభ్యున్నతి కొరకు హహ ర్నిశలు పాటుపడిన కీర్తి శేషులు పుంజాల శివశంకర్ 96 జయంతి ఆగస్టు10 వ తేదీన బీసీలందరు జరుపు కోవాలని అన్నారు.ఈకార్యక్రమంలో ఆకుల నాగరాజ్, చేపూరి ప్రభాకర్, పొన్న రాజేష్, జాబు శ్రీధర్, రంగు కుమార్, రంగు ఎల్లయ్య,రాజు సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ప్రత్యేక ఆధార్ క్యాంపులు

- జిల్లా ఇంచార్జ్ విద్యాశాఖాధికారి పరమేశ్వర్

**నిర్మల్ బ్యూరో, ఆగస్టు10,(జనంసాక్షి):** జిల్లాలోని అన్ని యాజమాన్య పాఠశాలల్లో , అంగన్వాడీ కేంద్రాలలో చదువుతున్న విద్యార్థుల ఆధార్ నమోదు కొరకు, గతంలోని ఆధార్ కార్డులలోని తప్పుల సవరణల కొరకు జిల్లాలో ప్రత్యేకంగా ఈనెల 13,14న ఆధార్ క్యాంపులు నిర్వహించనున్నట్లు నిర్మల్ జిల్లా ఇంచార్జ్ విద్యాశాఖ అధికారి ముడారపు పరమేశ్వర్ తెలిపారు. జిల్లాలోని 18 మండల కేంద్రాలతో పాటు నిర్మల్ ,ఖానాపూర్, బైంసా మునిసిపాలిటీ పరిధిలో కూడా ఈ ఆధార్ ప్రత్యేక కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. విద్యార్థుల తల్లి దండ్రులు గాని, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు గాని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని నూతనంగా విద్యార్థుల ఆధార్ నమోదు కాని ,గతంలో ఆధార్ కార్డు ఉండి ఏవైనా తప్పులు ఉంటే వాటిని సవరణ కానీ చేయించాలని సూచించారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన బిఆర్ఎస్ నాయకులు



**గూడూరు,ఆగస్టు10(జనంసాక్షి):** ఇటీవల గూడూరు గ్రామ పంచాయతీ పరిధిలోని వడ్డెరగూడెం గ్రామానికి చెందిన ఓర్సు పెద్ద ఎల్లయ్య అనారోగ్యంతో మృతి చెందాగా ఆదివారం బిఆర్ఎస్ పార్టీ నాయకులు వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలిపి,వారికీ మనోధైర్యాన్ని కల్పించారు.ఈకార్యక్రమంలో నూకల సురేందర్,చీదురు వెంకన్న,కాల్చాని వేణుమాధవ రెడ్డి,ఎదునూరి వెంకన్న,బోడ ఎల్లయ్య,నూకల అశోక్,తండ శ్రీహరి,రవీందర్, రాజారామ్,యాదగిరి,తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి



**నస్పూర్ (జనంసాక్షి):** నస్పూర్ రాయల్ టాకీస్ దగ్గర జరిగిన రోడ్డు ప్రమాదంలో బైక్ పై నుంచి పడి చిలువేరు సాగర్ అనే యువకుడు మృతి చెందడం జరగింది. రైస్ మిల్లు రోడ్ నుంచి బైక్ పై ముగ్గురు అతివేగంగా వచ్చి రోడ్డు పక్కన ఉన్న సిమెంట్ ట్యాంకును ఢీకొట్టగా సాగర్ అక్కడికక్కడే మృతి చెందగా మరో ఇద్దరికి గాయాలవగా చికిత్స కోసం మంచిర్యాల ప్రభుత్వ హాస్పత్రికి తరలించారు. పోలీసులు ఘట న స్థలికి చేరుకుని ప్రమాదం పై దర్యాప్తు చేస్తున్నారు.

# వైభవంగా మహాసుదర్శన యాగం

- ఈ నెల15 న పద్మావతీ కళ్యాణం



**నిర్మల్ రూరల్,ఆగస్టు 10 (జనంసాక్షి):** జిల్లా కేంద్రంలోని అలిమేలు మంగమ్మ ఆలయంలో ఆదివారం మహాసుదర్శన యాగం అత్యంత వైభవంగా నిర్వహించారు. శ్రావణ మాసం సందర్భంగా భక్తుల శ్రేయ స్సు,లోక కళ్యాణం కోసం నిర్వహిస్తున్న మూడవ మహాసుదర్శన యాగం శాస్త్రోక్తంగా నిర్వహించారు.వేదపండితులు కన్నన్ స్వామి, శ్రీనివాసచార్యులు విష్వక్సేన ఆరాధన ,పుణ్యాహవచనం అనంతరం యాగ క్రతువును నిర్వహిస్తూ సుదర్శన యాగ ఫలితాన్ని వివరిం చారు.ఈ నెల 15న సాయంత్రం ఆలయప్రాంగణంలో పద్మావతి కళ్యాణం జరగనుందని యాగ నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమం లో దేవరకోట మాజీ ఛైర్మన్ ఆమేడ శ్రీధర్,వ్యాపారవేత్త ధనానివాల పరివారం అనిల్ ,గంధం సుధాకర్,పద్మావతి, విజయలక్ష్మీ, విజయ, పతిక రమేశ్ ,రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు అల్బెండజోల్ మాత్రల పంపిణీ

**పాలకుర్తి, ఆగస్టు 10(జనంసాక్షి):** 1 నుంచి 19 సంవత్సరాల ఏళ్ల లోపు పిల్లలకు సోమవారం అల్బెండజోల్ (నులిపురుగు నివారణ) మాత్రలను పంపిణీ చేస్తున్నట్లు వైద్యాధికారి డాక్టర్ సిద్ధార్థరెడ్డి తెలిపారు. ఆదివారం మండలంలోని అన్ని గ్రామాల్లోని పాఠశాలలు, కళా శాలలు, అంగన్వాడీ కేంద్రాలలో నులిపురుగు నివారణ మాత్రలను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ మాత్రలను పిల్లలందరూ సద్విని యోగం చేసుకునేలా చూడాలని ప్రజలను కోరారు. వైద్య సిబ్బంది విధులకు హాజరుకావాలని అన్నారు.

# అధైర్య పడవద్దు అన్ని విధాలుగా ఆదుకుంటాం



**గూడూరు,ఆగస్టు10(జనంసాక్షి):** మహబూబాబాద్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నునావత్ రాధ భర్త(జేడిఏ)వీరు నాయక్ అనారోగ్యంతో బాధపడుతూ శనివారం మృతి చెందాగా విషయం తెలుసుకున్న మానుకోట ఎంపీ పోరిక బలరాం నాయక్ ఆదివారం వారి స్వగ్రామం గూడూరు మండల రాములు తండాకు వెళ్లి నునావత్ రాధను పరామర్శించిన మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్.అనంతరం వీరు నాయక్ చిత్రపటానికి పూలమాల చేసి నివాళులర్పించి,వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.ఈసందర్భంగా బలరాం నాయక్ మాట్లాడుతూ అధైర్య పడవద్దు కాంగ్రెస్ పార్టీ మీ కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటుందని భరోసాను కల్పించారు.వారితో పాటు టిపిసిసి ఉపాధ్యక్షులు నామిండ్ల శ్రీనివాస్,గూడూరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కత్తి స్వామి, గూడూరు మాజీ సర్పంచ్ నునావత్ రమేష్ నాయక్,సీనియర్ నాయకులు మాధవపెద్ది అమరేందర్ రెడ్డి,మైనారిటీ సెల్ రాష్ట్ర నాయకులు యాకుబ్ పాషా,భరత్ నాయక్,మాలోత్ అరుణ్ నాయక్,హస్సేన్,సతీష్ ఉన్నారు.

# రైతు బీమా నమోదు చేసుకోండి

- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



**నిర్మల్ రూరల్,ఆగస్టు10 (జనంసాక్షి):** 2025-26 సంవత్సరానికి అర్హులైన కొత్త రైతులు రైతు బీమా పథకంలో తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.రైతుల మునుపటి డేటాను ఈ నెల 12లోపు అధికారులు పునరుద్ధరిస్తారని,కొత్త నమోదు గడువు 13తో ముగుస్తుందని తెలిపారు. ఈ విషయాన్ని రైతులు గమనించి, గడువులోగా తమ పేర్లు నమోదు చేసుకోవాలని కలెక్టర్ కోరారు.

# జిల్లా కెమిస్ట్ డ్రగ్గిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీ నియామకం



**మంచిర్యాల ప్రతినిధి ఆగష్టు 10 (జనంసాక్షి):** మంచిర్యాల జిల్లా కెమిస్ట్ డ్రగ్గిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఆదివారం జిల్లా కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్ లో కెమిస్ట్ డ్రగ్గిస్ట వెల్ఫేర్ అసోసియేషన్ జనరల్ బాడీ సమావేశానికి 250 మంది డ్రగ్గిస్ట్, కెమిస్ట్ సభ్యులు హాజరయ్యారు. ఈ ఎన్నికలు టిటిసిడిఏ పరిశీలకులు వినోద్, రాజేందర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. అధ్యక్షుడు చంద్రశేఖర రావు, ప్రధాన కార్యదర్శి సుధాకర్, కోశాధికారిగా రాజేంద్రప్రసాద్ ఏకగ్రీ వంగా నియమితులయ్యారు. అనంతరం మంచిర్యాల పట్టణ కెమిస్ట్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. పొగరు సుధాకర్ అధ్యక్షులుగా, మోటూరి అశోక్ ప్రధాన కార్యదర్శిగా, టి.చంద్రశేఖర్ కోశాధికారిగా, చొక్కారపు శ్రీనివాస్ లను గౌరవాధ్యక్షులుగా ఎన్నుకున్నారు.ఈ ఎన్నికలలో జిల్లాలోని అన్ని మండలాల నుండి కెమిస్ట్ సోదరులు హాజరయ్యారు. ఈ ఎన్నికల పరిశీలకులకు నూతన కమిటీ సభ్యులను శాలువాతో సన్మానించారు .